క్లుప్తంగా

అభయాంజనేయుడికి ప్రత్యేక పూజలు

ఓబులవారిపల్లె : ముక్కావారిపల్లె జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి మంగళవారం గ్రామస్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులు ఆకుపూజ, అభిషేకాలు తదితర పూజలను భక్తి శ్రద్ధలతో జరిపారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ముక్కా రూపానందరెడ్డి కుటుంబ సభ్యులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేస్తాన్నారు.

సీతారాముల వసంతోత్సవం

పెనగలూరు : మండలంలోని ఎగువసిద్దవరంలో మంగళవారం ఉదయం సీతారాముల వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తూ వసంతోత్సవం వైభవంగా జరిగింది. ప్రతి ఇంటి ముంగిట స్వామి, అమ్మ వారికి కాయాకర్పూరం సమర్పించి వసంత నీరు పోసుకున్నారు. అనంతరం ప్రసాదాన్ని ప్రజలకు పంచిపెట్టారు.

వేతనాలు చెల్లించండి

రాజంపేట రూరల్ : పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికులకు వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సి.రవికుమార్ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కార్మికులకు చెల్లించాల్సిన హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకుడు సీహెచ్ ఓబయ్య, కార్మికులు ప్రసాద్, సాలమ్మ, రవిప్రకాష్, సుబ్బన్న, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజంపేట రూరల్: డివిజన్ పరిధిలోని పలు మండల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్న కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ డీఈఈ ఎం.సురేంద్రనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్లకు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం బుధవారం చేపడతామన్నారు. బ్రాహ్మణపల్లి, సరస్వతీపురం, వత్తలూరు, టీజీ పల్లి, కొండూరు, పెనగలూరు, బెస్తపల్లి సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలియజేశారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

రామాపురం : గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని వైద్యాధికారి విజయ్‌కుమార్ సూచించారు. మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్‌లో భాగంగా 76 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని, సకాలంలో టీకాలు వేయించుకోవాలని, ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులు పక్కా గృహాలను నిర్మించుకోవాలి

సిద్దవటం : లబ్ధిదారులు పక్కా గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలని ఈటీపీఆర్‌డీ బి. పులిరామ్‌సింగ్ తెలిపారు. మండలం కేంద్రంలోని గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న పక్కా గృహాల నిర్మాణాలపై వలంటీర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థల పట్టాలను పొంది నిర్మాణ పనులు మొదలుపెట్టని, గృహాలను పూర్తి చేయని లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లనున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్‌రెడ్డి, సుప్రజ, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేకనే ఎమ్మెల్యేపై పోస్టర్లు

సిద్దవటం: ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిని విమర్శించేలా పోస్టర్‌లను వేయడం తగదని గ్రామ సచివాలయాల సిద్దవటం మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలం లోని ఎస్‌కేఆర్ నగర్‌లో మంగళవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడాని రాజకీయంగా ఎదుర్కోలేక ప్రతిపక్ష నాయకులు పోస్టర్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ రాజంపేట నుంచి మేడానే ఎమ్మెల్యే అవుతారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, వెంకట్, నారాయణరెడ్డి, జింకా ఓబులనరసయ్య పాల్గొన్నారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

నందలూరు(రాజంపేట) : యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీలో మండలస్థాయి హైస్కూలు విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గంగిరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.అంబేడ్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించామన్నారు. విద్యార్థులలో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. అప్పుడే రాబోయే రోజుల్లో సమాజంలో ఎటువంటి పోటీ వాతవరణంలో అయినా రాణించగలరన్నారు.

అసమానతలపై అలుపెరగని పోరాటం

- అందరికీ విద్య అందాలన్నదే పూలే ఆశయం
- ఆ మహనీయుడి బాటలోనే నేటి వైఎస్ జగన్ పాలన
- ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు



రాజంపేట రూరల్: మహాత్మ పూలేకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేడా



రాజంపేట రూరల్: నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్, కడప మేయర్ తదితరులు

రాజంపేట రూరల్ : అణగారిన వర్గాల వారి విద్యాభివృద్ధికి మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి చారిత్రాత్మకమని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కొనియాడారు. మేడా నిలయంలో మంగళవారం పూలే 196వ జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మేడా ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని నాటి సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ పూలే అని కొనియాడారు. మహాత్మ పూలే చూపిన బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయాణిస్తూ నేడు ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించే విధంగా పథకాలు ప్రవేశ పెట్టారని కొనియాడారు. జయంతి వేడుకలలో భూమన్ శివశంకరరెడ్డి, జేఎస్‌సీ పట్టణ, రూరల్ ఇంచార్జలు జేవీ కృష్ణారావు, వెలగచెర్ల గంగిరెడ్డి, ఎం.సురేఖ, సర్పంచ్ రాజా, ఎం.వెంకటసుబ్బయ్య, హెచ్. ఉమామహేశ్వరరెడ్డి, పి.మల్లికార్జునరెడ్డి, డి.పెంచలయ్య, మురళి ఆచారి, బి.శివయ్య, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిలో..

రాయచోటి టౌన్ : మహాత్మ జ్యోతి రావు పూలే 196వ జయంతిని బీసీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మాసాపేట సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ జేఏసీ నాయకులు కె.జీవానందరం, తిరుమల రామాంజులు, రెడ్డి వరప్రసాద్, కె. నాగరాజు, భాస్కర్ యాదవ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్స్‌పాల్ దిలీప్ మాట్లాడుతూ కుల వివక్ష, లింగ వివక్ష రూపు మాపాలని, స్త్రీలు, పురుషులు అనే తేడా లేకుండా విద్యను అందరికి సమానంగా అందాలని తెలియజేసిన మహోన్నత శక్తి మహాత్మ జ్యోతిరావు పూలేనని కొనియాడారు. అంతకుముందు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

రాజంపేటలో..

రాజంపేట : బీసీల ఆరాధ్యుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండులో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో అన్నమయ్య, చిత్తూరు జిల్లాల ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీరు ఇబ్రహీం పాల్గొని పూలే సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో డిపో రమణయ్య, అసిస్టెంట్ డిపో మేనేజరు కృష్ణమూర్తి, డిపో కార్యాలయం అధికారి మోడపోతుల రమణయ్య, కార్మికులు పాల్గొన్నారు.

బీసీ నేతల ఆధ్వర్యంలో..

రాష్ట్ర బీసీ సంఘం నేత, ఈడిగ కార్పొరేషన్ స్టేట్ డైరక్టరు దాసరి చిదానందగౌడ్ ఆధ్వర్యంలో రాజంపేటలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపాలిటీ క్లాంపెక్స్‌లో జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలే అన్నారు. అటువంటి వ్యక్తి ఆశయాలకు అనుగుణంగా బీసీ సామాజిక వర్గాలు ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకుడు సుబ్రమణ్యంగౌడ్, కౌన్సిలర్ తంబా సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి నడుంబిగించారు

రాజంపేట రూరల్ : దేశంలోని మహిళల అభ్యున్నతికి నాటి కాలంలో మహాత్మ జ్యోతిరావు పూలే నడుంబిగించి ముందడుగు వేశారని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, కడప మేయర్ కె.సురేష్‌బాబులు కొనియాడారు. పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి మంగళవారం కడప మేయర్ కె.సురేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ పోలాతోపాటు నాయకులతో కలిసి పూలమాలతో జెడ్పీ చైర్మన్ నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో నేడు రాణిస్తున్నారంటే దానికి కారణం పూలే అని కొనియాడారు. నాయిబ్రాహ్మణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ వై.యానదయ్య, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దండు గోపీ, బీసీ నేత భాస్కర్‌యాదవ్, దాసరి సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు రాజేశ్వరి, కౌన్సిలర్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం : కుల వ్యతిరేక సామాజిక సంఘ సంస్కర్తగా సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేసిన జ్యోతిరావుపూలే 196వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక పాత రామాపురంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మర్రి సుమిత్ర మాట్లాడుతూ సమాజ పునర్నిర్మాణానికి పూలే కృషి చిరస్మరణీయమన్నారు. జ్యోతిరావుపూలే ఆశయాలు, సిద్ధాంతాలను నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు సుబ్బమ్మ, కల్యాణి, సీపీఐ నాయకులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



రాజంపేట : నివాళి అర్పిస్తున్న బీసీ నాయకులు



సంబేపల్లె: ఆదర్శ పాఠశాలలో..



రాయచోటి టౌన్: నివాళి అర్పిస్తున్న బీసీ నాయకులు

ప్రతి విద్యార్థికి జేవీకే కిట్లు అందించాలి

లక్కిరెడ్డిపల్లి : ప్రతి విద్యార్థికి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన జగనన్న విద్యా కానుక (జేవీకే) కిట్లు అందేటట్లు చూడాలని రాష్ట్ర ఏపీ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మండలంలోని జేవీకే కిట్లను మోడల్ స్కూల్‌లో భద్రపరిచి అన్ని పాఠశాలలకు అందజేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఎంఈఓ చక్రనాయక్, ప్రిన్సిపాల్ రేఖ, ఐఎటీ ఉపాధ్యాయులు, సర్వశిక్ష అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లి : మాట్లాడుతున్న వెంకటకృష్ణారెడ్డి

గాలివీడు : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వసరులు కల్పించడంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యాకానుక (జేవీకే) కిట్ల పంపిణీకి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అన్నమయ్య జిల్లా జేవీకే-4 స్పెషల్ ఆఫీసర్ మార్తాల వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో నాలుగో సంవత్సరం ప్రభుత్వం సరఫరా చేసే జగనన్న విద్యాకానుకలోని వస్తువులను నిల్వజేసే మండల కేంద్రాలను ఆయన పరిశీలించారు. అందులో భాగంగా మంగళవారం గాలివీడు మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఎంఈఓ చక్రేనాయక్‌తో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమ ప్రభుత్వమిది

గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం : జగన్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేవగుడి పల్లె గ్రామంలోని దేవగుడిపల్లె, కురవపల్లెలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గడప గడపకు శ్రీకాంత్‌రెడ్డి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన అందిస్తున్నారన్నారు. విప్లవాత్మక మార్పులతో, వ్యవస్థలలో మార్పులు తెచ్చి ప్రజల వద్దకుపే పాలనను తెచ్చారన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేవగుడిపల్లెలో ఆంజనేయులు తనకు నేతన్న నేస్తం ద్వారా రూ.96 వేలు లబ్ధి పొందడంపై ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. కురవపల్లెలో గుర్రంకొండ శివయ్య తాను పక్షవాతంతో పూర్తి అనారోగ్యవంతుడిని అయ్యానని పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. పెన్షన్ అందేలా సచివాలయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవగుడిపల్లెలో మండ్ల మల్లయ్య ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహ నిర్మాణాన్ని పూర్తి కావడంతో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డిల చేతుల మీదుగా గృహ ప్రవేశ కార్యక్రమాన్ని జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అమృతమ్మ, ఎంపీటీసీ రమణ, బాబురెడ్డి, భాస్కర్ రెడ్డి, జయశంకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, చంద్రరాజా, కృష్ణారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మండల ఉపాధ్యక్షుడు ఏజాస్ ఆలీఖాన్, సర్పంచ్ నజీర్ అహమ్మద్, చుక్కా అంజనప్ప, కో-ఆప్షన్ సభ్యుడు గౌస్‌సాబ్, ఎంపీటీసీలు రమేష్, రమణ, శ్యామ్, వెంకటప్పనాయుడు, రెడ్డప్ప, సర్పంచులు జగన్నాథరెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, దామోదర్, లక్ష్మీరెడ్డి, అఫ్రోజ్, మాజీ సర్పంచ్ సలీం, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలి

రాయచోటి: మత సామరస్యానికి రాయచోటి ప్రతీకగా నిలవాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. మంగళవారం రాయచోటిలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని ముక్కా మసీదు వద్ద మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ముక్కా మసీదులో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

నగర వనం పనులు ప్రారంభించండి

రాయచోటి టౌన్ : నగర వనం పనులు త్వరితగతిన ప్రారంభించాలని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి డీఎఫ్ఓ నాగమణీశ్వరికి సూచించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో అధికారులతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు రోడ్డులోని ఎగువ అబ్బవరం సమీపాన 56 ఎకరాలలో నగరవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనులు చేసి త్వరగా ప్రారంభించాలని సూచించారు.

విద్యుత్ శాఖపై సమీక్ష

రాయచోటి : నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డితో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సమీక్షించారు. మంగళవారం రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే విద్యుత్ శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సరఫరాలో తలెత్తుతున్న సమస్యలపై చర్చించారు. నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీ, గాలివీడు మండలంలోని అరవీడు, చీమలచెరువుపల్లెలలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్‌కు ఫోన్ ద్వారా తెలిపారు. దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. సమీక్షలో ఏఈఈ నరేంద్రనాథ్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయవ్యాధి కట్టడి అందరి బాధ్యత

ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి



రైల్వేకోడూరు: కిట్లను అందజేస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, కడప మేయర్

రైల్వేకోడూరు : క్షయవ్యాధి బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టీబీ రోగులకు పోషక ఆహార పదార్థాల కిట్ల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, డీజీఆర్‌వి నాగసతీష్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల మాట్లాడుతూ టీబీ రోగులు పోషకాహారంపై శ్రద్ధ తీసుకోవాలని, క్రమం తప్పకుండా మందులు వాడాలని అన్నారు. పౌష్టికాహారంతోపాటు మందులను క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరునెలలకే క్షయవ్యాధి నుంచి కోలుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, ముప్పాల హేమనవర్మ, ఉప సర్పంచ్ తోట శివసాయి, విక్రమ్‌రెడ్డి, యానాదయ్య, గునిసెట్టి ప్రశాంతి, సుధాకర్‌రాజు, వైద్యాధికారి ప్రతాప్‌రెడ్డి, పోలా శ్రీనివాసులరెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ శైలజ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

నందలూరు(రాజంపేట): 12 మంది టీబీ రోగులను నందలూరు రోటరీ క్లబ్ దత్తత తీసుకుంది. మంగళవారం స్థానిక గొబ్బిళ్ల హైస్కూల్ ఆవరణలో రోటరీ క్లబ్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ శైలజ, రోటరీ క్లబ్ గవర్నర్ సతీష్, ప్రతినిధులు గురుప్రతాప్‌రెడ్డి, గొబ్బిళ్ల త్రినాథ్, మహేష్‌రెడ్డి, ఆవుల మధు, ఓసీ శివారెడ్డి, మదన్‌రెడ్డి, శ్రీనుయాదవ్, మధుయాదవ్, మధురాజు, వైద్యాధికారిణి సృజన, వైద్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, పిల్లి పిచ్చయ్య, టీబీ సూపర్‌వైజరు పిల్లి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టీబీ రోగులకు ఆరు నెలల పాటు సరిపడే నిత్యావసర సరుకులను జెడ్పీ చైర్మన్ అందజేశారు.

వీరబల్లిలో..

వీరబల్లె (రాయచోటి టౌన్) : క్షయ వ్యాధిగ్రస్తులకు వీరబల్లె మండల పీహెచ్‌సీ వైద్యుడు వినయ్ బాబు ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేశారు. మంగళవారం వీరబల్లె మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ పోషణ మిత్ర కార్యక్రమంలో భాగంగా కడప లివిన్ డయాగ్నస్టిక్ అధినేత గాలివీటి వివేక్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ఈ పౌష్టిహికార ప్యాకెట్లు అందజేశారు. అనంతరం పౌష్టికాహారం అందజేస్తున్న వివేక్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ సుధాకర్, ఇతరా సిబ్బంది పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఉపాధి


పెద్దమండ్యం : పెరటి కోళ్ల పెంపకంతో గ్రామీణ ప్రాంతాలలో యువతకు స్వయం ఉపాధి పొందుతారని ఎంపీడీఓ శ్రీధర్‌రావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పెంపకం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అంశాలపై రైతులకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం యూనిట్ ద్వారా యువత ఉపాధి పొందుతారని అన్నారు. 500 కోళ్లతో పెరటి కోళ్ల యూనిట్ పెట్టడానికి అవసరమైన ఖర్చు, యాజమాన్య పద్ధతులపై కేవీకే పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ వివరించారు. మామిడి, చిరు ధాన్యాల సాగుపై వ్యవసాయశాఖ ఏడీ డాక్టర్ శ్రీకాంత్ రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే శాస్త్రవేత్తలు మాధురి, పీరుసాహెబ్, వెటర్నరీ డాక్టర్‌లు విక్రమ్ రెడ్డి, ఉస్మాన్, సర్పంచ్ బాషా, ఎంపీటీసీ జయరాం, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేయండి


ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సమీక్ష

రాయచోటి : నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం రాత్రి పట్టణంలోని తన కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్లతో నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల పనులపై ఆయన ఒక్కొక్కటిగా సమీక్షించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టుల పనులు పూర్తికి అధికారులు, కాంట్రాక్టర్లను సమన్వయంతో ముందుకు వెళ్లాలని అందుకు అనుగుణంగా తాను ముందుండి ప్రభుత్వం వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కృష్ణాజలాలను నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు అందించి కరువును పూర్తిగా రూపుమాపాలన్నదే తన లక్ష్యమన్నారు. అనంతరం కాలేటి వాగు ప్రాజెక్టు పనులపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ రెవెన్యూ పరంగా ఎదురవుతున్న సమస్యలపై ఆయన ఆరాతీసి భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. జూన్ మాసానికల్లా చెరువులకు నీరందించే కాలువ నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. చెరువు నుంచి మరో చెరువుకు లింక్ ఇచ్చే పనులలో వేగం పెరగాలని సూచించారు. చిన్నమండెం లిఫ్ట్ ఇరిగేషన్ పనులలో జూన్, జూలై మాసాల కల్లా పురోగతి సాధించాలన్నారు. ఝరికోన లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణ విషయంపై శ్రీకాంత్ రెడ్డి ఆరా తీశారు. రైతులకు పరిహారం అందించి త్వరితగతిన భూసేకరణ పనులను పూర్తి చేయాలని అధికారులకు శ్రీకాంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, చిన్న నీటి, భారీ నీటి ప్రాజెక్టు శాఖల అధికారులు ఈఈ వెంకట్రామయ్య, డీఎస్ వెంకటేశ్వర రావు, ఏఈ మహబూబ్ బాషా, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రంలో సుపరిపాలన



రామాపురం: నీలకంఠ్రావుపేట గ్రామంలో..



రాయచోటి : వీరబల్లిలో జగనన్న నువ్వే మా భవిష్యత్తులో ఎమ్మెల్యే మేడా

వీరబల్లె (రాయచోటి టౌన్) : ప్రజలకు సుపరిపాలన అందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షలు తెలిపారు. మంగళవారం రాజంపేట నియోజకవర్గ పరిధిలోని వీరబల్లె మండలంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి విస్తృత పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమై ప్రజలతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలపై అడిగి తెలుసుకున్నారు. అందుకు స్పందించిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకొంటున్నట్లు వివరించారు. ఈ క్రమంలో సానిపాయి, గుర్రప్పగారిపల్లె, కోనేటివాండ్లపల్లె ప్రజలతో నేరుగా మాట్లాడారు. అనంతరం ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ జగనన్నను ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి, జెడ్పీటీసీ శివరామ్‌గౌడ్, గాలివీటి ధర్మారెడ్డి, ఎం.శివారెడ్డి, మండల కన్వీనర్ మహేష్ రాజు, జేసీఎస్ మండల కన్వీనర్ ముకుందపురం నరేష్, బీసీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, సానిపాయి సర్పంచ్ నేతి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సీతారామారాజు, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజుల రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీరాముల రెడ్డి, మణిరాజు, సుబ్బరామరాజు, హరిప్రసాద్ రాజు, బాడేపల్లె రవి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ప్రభుత్వం పెద్దపీట

సిద్దవటం : సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని, నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే డబ్బులు జమ అవుతున్నాయని ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు వావిళ్ల శ్రీనివాసులరెడ్డిలు అన్నారు. సిద్దవటం మండలంలోని మాచుపల్లె, టక్కోలి, మాధవరం- 1 గ్రామాలలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఇంటిలోని యజమాని అనుమతితో జగనన్న స్టిక్కర్‌లను అతికించి కరపత్రాలను అందజేశారు. అలాగే వారి ఫోన్‌తో 8296082960కు మిస్‌కాల్ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, మేకల క్రిష్టారెడ్డి, గృహ సారథులు నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ శివయ్య, సర్పంచ్ జానకిరామయ్య, మాజీ సర్పంచులు మేకపాటి సుబ్బారెడ్డి, గాలి ఓబులయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నందలూరులో..

నందలూరు(రాజంపేట) : ప్రతి ఇంటా జగనన్న ప్రభుత్వం ద్వారా లబ్ధి కల్గిందని ఎంపీపీ మేడా విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నందలూరు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ గడికోట ఉషా, నందలూరు ఎంపీటీసీ సోమిశెట్టి సునీత, మండల సచివాలయాల కన్వీనరు కలీం, జిల్లా వక్ఫ్‌బోర్డు సెక్రటరీ అమీర్, మున్వర్ బాషా, మైనార్టీ నాయకుడు హాల్‌మస్తాన్, ఎస్సీసెల్ మానటరింగ్ కమిటీ సభ్యుడు పెనుబాల నాగసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు అరిగెల నాని, కాకి చంద్ర, బీసీ నాయకుడు తుమ్మల శ్రీధర్ గౌడ్, సచివాలయాల కన్వీనర్లు సుమన్, సురేష్, ప్రసాద్, గృహసారథులు స్వప్న, ప్రసాద్, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాపురం : జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని నీలకంఠ్రావుపేట గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గడప గడపకు వెళ్లి జగనన్న పోస్టర్లను అతికించి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి జకీర్‌హుసేన్, అయాబ్ అలిఖాన్‌ల ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో సిరాజ్, ఇనాయతుల్లా, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్లూరులో..

మండలంలోని చిట్లూరు గ్రామ సర్పంచ్ రామాంజులు, మాజీ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ హరినాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో మా నమ్మకం జగనన్న అనే కార్యక్రమాన్ని చిట్లూరు, చిట్లూరు హరిజనవాడలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఆదిరెడ్డి, శంకర్‌రెడ్డి, చిన్న నరసింహులు, రామచంద్రారెడ్డి, షబ్బీర్, సుబ్బయ్య, రసూల్‌ఖాన్, ప్రకాష్‌రెడ్డి, వంశీరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రామానుజన్ రెడ్డి, అన్నమయ్య జిల్లావిజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శివశంకర్, చంద్రయ్య, కృష్ణ, రవి, ప్రసాద్, నవీన్, వలంటీర్లు పాల్గొన్నారు. అలానే మండలంలోని కల్పనాయినిచెరువు గ్రామంలో జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వైష్ణవి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య, వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు : ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు జగనన్నే మా భవిష్యత్తు అంటున్నారని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదభూషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నాయునివారిపల్లె, దక్షిణగడ్డ హరిజనవాడలో మైనార్టీ నాయకులు ఎస్ ఖాదర్ మొహిద్దీన్ (ఎస్‌కే), గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో కలిసి ఉత్సాహంగా జగనన్న నువ్వే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగభూషణం నాయుడు, పరశురాం, సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.